ప్రకాశం జిల్లా తేదీ:01.03.2025

అంతర్జాతీయ మహిళా దినోత్సవం - 2025 సందర్భంగా జిల్లాలోని పోలీస్ స్టేషన్లో మహిళలు,విద్యార్థినిలకు ఓపెన్ హౌస్ నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు.

మహిళలు మరియు చిన్నారుల రక్షణ, వారి భద్రతే మా ప్రధాన ధ్యేయం: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ గారు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలకు పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు, మహిళా సహాయ కేంద్రం పట్ల అవగాహన, పోలీసులు పనితీరు, వాడే పరికరాలు, పలు రికార్డుల నిర్వహణ తదితర విషయాలపై వివరించారు.

మహిళా చట్టాలు, పోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు మరియు సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటివారి నుండి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, దృఢంగా మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని, అదేవిధంగా సైబర్ భద్రత నియమాలు గురించి ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని,స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వలన సైబర్ క్రైమ్ లాంటి నేరాలు, జరగడానికి అవకాశం ఉందని, అనాథరైజ్డ్ యాప్స్ మరియు మొబైల్స్ లో వచ్చే లింకులు సెలెక్ట్ చేయవద్దని తెలిపారు. జిల్లాలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాలికలందరూ మంచిగా చదువుకొని సమాజానికి, దేశానికి, రాష్ట్రానికి ఉపయోగపడాలన్నారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీస్ అధికారులు తెలియజేశారు.

మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121102266 తెలియజేశారు.




నమస్తే




WOMEN HELP D
సత్యమేవ జయతే